


02లో

ఆర్.ఎస్.ఎస్ నాగరాజు నూతన మినరల్ వాటర్ ప్లాంట్ కార్యక్రమం కు హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ .రామచంద్రారెడ్డి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
14 సోమవారం, సెప్టెంబర్ 2026 పేజీలు:10

# యూనిక్ కోడ్‌తోనే బీసీ కులగణన



**న్యూఢిల్లీ/ మహబూబ్ నగర్ సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించిన తర్వాతే జనగణన చేపట్టాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల్లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తి మేరకు ప్రాతినిధ్యం కల్పించాలంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని అన్నారు.న్యూఢిల్లీలోని జవహర్ భవన్‌లో నిర్వహించిన ఓబీసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కులగణన అత్యంత కీలకమని గతంలో చెప్పిన బీజేపీ ప్రభుత్వం, కులగణన ప్రక్రియ ప్రారంభమైన తర్వాత బీసీ కులాలను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీ కులాలకు కూడా ప్రత్యేక కోడ్‌లు కేటాయించి, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఒకే కులాన్ని పిలుస్తున్న భిన్నమైన పేర్లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ధోబి--రజక, నాయీ బ్రాహ్మణ--మంగలి, గౌడ్--ఈడిగ తదితర కులాలు వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో ఉన్నాయని, కేవలం కులం పేరు అడిగి నమోదు చేస్తే స్పెల్లింగ్, ఉచ్చారణలో తేడాల కారణంగా గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

మిగతా 2 లో

# యూనిక్ కోడ్‌తోనే బీసీ కులగణన

## - కులగణనలో శాస్త్రీయ విధానం పాటించాలి..

## దేశవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ/ మహబూబ్ నగర్ సెప్టెంబర్ 13**

**( ప్రజా జ్యోతి బ్యూరో ):**

దేశవ్యాప్తంగా బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించిన తర్వాతే జనగణన చేపట్టాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తి మేరకు ప్రాతినిధ్యం కల్పించాలంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని అన్నారు.న్యూఢిల్లీలోని జవహర్ భవన్‌లో నిర్వహించిన ఓబీసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కులగణన అత్యంత కీలకమని గతంలో చెప్పిన బీజేపీ ప్రభుత్వం, కులగణన ప్రక్రియ ప్రారంభమైన తర్వాత బీసీ కులాలను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీ కులాలకు కూడా ప్రత్యేక కోడ్‌లు కేటాయించి, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఒకే కులాన్ని పిలుస్తున్న భిన్నమైన పేర్లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ధోబి--రజక, నాయీ బ్రాహ్మణ--మంగలి, గౌడ్--ఈడిగ తదితర కులాలు వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో ఉన్నాయని, కేవలం కులం పేరు అడిగి నమోదు చేస్తే స్పెల్లింగ్, ఉచ్చారణలో తేడాల కారణంగా గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**కోడ్ లేకుంటే కులగణనలో గందరగోళమే:**

మొదటిపేజీ తరువాయి

2011లో కులాల పేర్లను శాస్త్రీయంగా వర్గీకరించకపోవడం వల్ల అనేక రకాల పేర్లు నమోదయ్యాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బ్రిటిష్ పాలనలో 1931లో నిర్వహించిన కులగణనలో సుమారు 4,300 కులాలు నమోదైన పరిస్థితిని ప్రస్తావిస్తూ.. సరైన కుల జాబితా, కోడ్ వ్యవస్థ లేకుండా మరోసారి సర్వే నిర్వహిస్తే పేర్లలో తేడాల కారణంగా మరింత గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాల వారీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జాబితాలను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా ఓబీసీ కులాల సమగ్ర జాబితాను రూపొందించాలని కోరారు. ప్రతి కులానికి యూనిక్ కోడ్ కేటాయించి, జనగణనలో ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అప్పుడే వృత్తి ఆధారిత కులాలకు న్యాయం జరుగుతుందని, లేకపోతే బీసీ కులగణన పేరుతో అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు.

**'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హిస్సా' అమలుకు లెక్కలు అవసరం:**

రాహుల్ గాంధీ ప్రకటించిన "జిత్నీ ఆబాదీ.. ఉత్నా హిస్సా" నినాదం అమలు కావాలంటే ముందుగా దేశంలో బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా లెక్కించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు గట్టిగా ప్రశ్నించాలని, జంతర్ మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు మద్దతుగా నిలవాలని కోరారు. బీసీ కులగణన విషయంలో అధికారంలో ఉన్న బీజేపీతో పాటు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌పైనా బాధ్యత ఉందని అన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు న్యాయం జరగాలన్నా బీసీల జనాభా, వారి ప్రాతినిధ్యంపై స్పష్టమైన గణాంకాలు అవసరమని పేర్కొన్నారు.

**దేశవ్యాప్తంగా ఉద్యమానికి కార్యాచరణ:**

కులగణన కోసం దేశవ్యాప్తంగా బీసీ నాయకులు, మేధావులు, సామాజిక సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు కాస్ట్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. లక్షలాది మందితో ఆందోళనలు నిర్వహించి, ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి బీసీ కులగణనలో శాస్త్రీయ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తామని చెప్పారు.ఒకే కులం ఒక రాష్ట్రంలో ఓసీగా, మరో రాష్ట్రంలో బీసీగా, ఇంకో రాష్ట్రంలో ఎస్సీ లేదా ఎస్టీగా ఉన్న సందర్భాలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రాల వారీగా ఉన్న వర్గీకరణను పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా కులాల సమగ్ర జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలను దేశవ్యాప్తంగా ఐక్యం చేసి కులగణన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్, సూరజ్ మండల్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డా. కిరణ్ కుమార్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వీజీఆర్ నారగోని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఎస్ నాగరాజు నూతన మినరల్ వాటర్ ప్లాంట్ కార్యక్రమం కు హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి

**ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపల్ లో అంబేద్కర్ సర్కిల్ వాల్మీకి కాంప్లెక్స్ లో ఆర్.ఎస్.ఎస్ నాగరాజు నూతన మినరల్ వాటర్ ప్లాంట్ కార్యక్రమం కు హాజరైన బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి,తెలుగు నర్సింహ,లక్ష్మణ్ గౌడ్,అంజి,రాజశేఖర్,లవకుశ,ప్రతీప్,రజక నర్సింహ,లక్ష్మణా చారి,తదితరులు...పాల్గొన్నారు

## మహమ్మదాబాద్ గ్రామం లో "హర్ రవి వార్ హనుమాన్ చాలీసా "

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )**

మండల కేంద్రం లోని గత కొన్ని నెలలుగా "హర్ రవి వార్ హనుమాన్ చాలీసా "నామకారణం తో ఒక్కో వారం ఒకరి ఒకరి గృహం లో అత్యంత భక్తి శ్రద్ద ల తో హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేస్తున్నారు ఆదివారం ఎస్ శ్రవణ్ కుమార్ గారి స్వగృహం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన పలువురు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



# ప్రేమ వివాహం చేసుకున్నాడని యువకుడి ఇల్లు ధ్వంసం

## ఏడుగురు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు: గద్వాల డీఎస్పీ మొగిలయ్య

**ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కారణంతో యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. గద్వాల మండలం రేపల్లి గ్రామంలో ఈ నెల 10న వివాహం చేసుకున్న యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనపై గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో టీ. వీరన్న, పరశురాములు పరుష, వెంకటేష్ టీ. వెంకటేష్ నాయుడు, పరశురాములు, రామాంజనేయులు, గోపాల్, తిమ్మన్న తిమ్మప్పలను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితులను అలంపూర్ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.



# వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, జరుపుకోవాలి

## - జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ వినాయకుని ఉత్సవాలను జిల్లా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి పర్వదినం ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను నింపాలని, గణనాథుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అభిలషించారు. అదేవిధంగా వినాయక విగ్రహాల ఏర్పాటులో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కోరారు. పండుగల సందర్భంగా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజియన్ కమిటీ ఎన్నిక

**గద్వాల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**







టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ గద్వాల డిపో ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ రీజియన్ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం గద్వాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన రీజియన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా సీపీఐ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ నుంచి పలువురు ఆర్టీసీ కార్మికులు ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరారు. వనపర్తి, కొల్లాపూర్ డిపోల ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గద్వాల డిపో నాయకులు పరమేశ్వరయ్య, బసన్న, శ్రీధర్, భాస్కర్, గాల్‌రెడ్డి, గిరిరాజు తదితరులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.





# శ్రీ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధిపై అసత్య ఆరోపణలు

- బస్సుల సౌకర్యార్థం కొండపైకి ప్రత్యేక బస్సులు
- ఎక్కడ అవినీతికి పాల్పడకుండా ఆన్లైన్ నమోదు
- ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు
- సమయం వచ్చినప్పుడు సమాధానం చెపుతాం
- ఉమామహేశ్వర పాలకమండలి సభ్యుడు పవన్ కుమార్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధిపై కొందరు టి ఆర్ పి పార్టీ పేరుతో నాయకులుగా చలామణి అవ్వతు, అవస్థ ఆరోపణలు చేయడం సరైనది కాదని ఉమామహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు విమర్శించారు. ఆదివారం పాలకమండలి సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి చూసి ఓర్వలేక, ఉద్దేశపూర్వకంగా ఆలయంలో అక్రమాలు జరుగుతున్నాయని అవాస్తవ ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో సరైన సమయంలో అవాస్తవ ఆరోపణలు చేసే వారిపై తగిన బుద్ధి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాయంలో ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు కొనసాగిస్తుండగా, ఇలాంటి అవస్థ ఆరోపణలు చేయడం హస్యాస్పదమని మండిపడ్డారు. అదే మాదిరిగా ఆలయ చైర్మన్ బి మాధవరెడ్డి ఆలయ అభివృద్ధికై నిరంతరాయంగా శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా కొంతమంది కావాలని బస్సుల నిర్వహణలో భాగంగా టికెట్ల ఏర్పాటులో అవినీతి రాజ్యమేలుతుందని మాట్లాడటంలో వాస్తవం లేదని పాలకమండి కమిటీ సభ్యులు పవన్ కుమార్, గండికోట దశరతం, మంత్రు నాయక్ ఆరోపించారు. అన్నదాన కార్యక్రమానికి విరాళా రూపంలో వస్తున్న రూపాయలకు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా అవస్థ ఆరోపణలు చేస్తే, సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ కమిటీ సభ్యులు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గణేష్ మండపాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్.సూచనలు

**ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

1. గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను. 2. ప్రతి మండపము యొక్క పూర్తి డీటెయిల్స్ ఈ క్రింద ఉన్న లింకు ష్ట్రజూం://జూశీశ్రీఱవెవజూశీత్మీశ్రీ.ంజూశీశ్రీఱవెవ.స్త్రశీజ.ఱఅ లో తప్పనిసరిగా నమోదు పరచాలి. 3. గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను. 4. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌండ్ సిస్టమ్‌ను వినియోగించాలి. ముఖ్యంగా గుండె జబ్బులు, బీపీతో బాధపడుతున్న వారు, వృద్ధులు, చిన్నపిల్లలు మరియు చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ స్థాయి 12 డెసిబెల్స్ దాటకుండా చూసుకోవాలి. 5. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడకూడదు. గౌరవ సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. 6. డి.జే లు పూర్తిగా నిషేదం. మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఎస్ డి పి ఓని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి. 7. విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును మాత్రమే ఉపయోగించాలి. 8. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే, ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా ణఱఖశ్రీ 112 కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712670306 కు తెలపాగలరు. 9. ప్రతి గణేష్ మండపంలో ఉదయం- రాత్రి కనీసం 2-3 కమిటీ సభ్యులు ఉండాలి. పోలీసులు చెకింగ్ కు వచ్చినప్పుడు కనిపించాలి. అసాంఘిక చర్యలు జరగకుండా చూడాలి. 10. ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 11. " అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి. 12. మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి. 13. గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు, ఎక్కడికి, ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి. 14. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను .15. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, కోతులు, కుక్కలు ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి. 16. గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్దతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి. 17. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఖీశ్రీశీీస రాఱస్త్రష్ట్రం మాత్రమే ఉపయోగించుకోవాలి 18. గణేష్ మండపాల వద్ద ఏప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు "ఫైర్ బాల్స్" సమకూర్చుకోవాలి19. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా" సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. 20. ఎటువంటి " రూమర్స్" (పుకార్ల) ను నమ్మరాదు. 21. ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది. 22. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు. 23. వీలైనంతవరకు మట్టి తో చేసిన, తక్కువ ఎత్తు గల గణపతులను ప్రోత్సహించండి. పర్యావరణాన్ని కాపాడండి. 24. నిర్వాహకులు మండపాల దగ్గర వచ్చే భక్తులను "క్యూ"లో నిలబెట్టవలెను. వారి వాహానాలను పద్దతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను. 25. గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను. 26. గణేష్ మండపాల వద్ద" పేకాట" ఇతర జూదములు ఆడరాదు. 27. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథం ను ) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు. 28. ప్రతి రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి. 29. నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి. 30. ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు దొంగతనాలకు ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగ్రత్త వహించాలి, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి31. నిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. 32. నిమజ్జనం రోజు వారి అనుకూలంగా చెఱువులలో / కాలువలలో / జూరాల పరివాహక ప్రాంతాల్లో / నదిఅగ్రహారం/ జమ్మిచేడు/ బీచుపల్లి మొదలగు చోట్ల జగ్రత్తగా నిమజ్జనం చేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను. 33. నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ గణేష్ ని నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా, క్షేమముగా తిరిగి ఇంటికి చేరుకోవలెను. 34. కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెరువులలో లేదా నీటి కుంటాలలో గణేష్ నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే జెసిబి ద్వారా పెద్ద పెద్దగా మట్టి తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దీగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి. 35.అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 36. వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదము జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను.జిల్లా ప్రజలు అందరూ కూడా పోలీసులకు ఎల్లప్పుడు సహకరిస్తూ, ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహనకు తమ వంతు బాధ్యత కలిగి యుండాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# రేపల్లెలో మాదిగలకు అండగా ప్రజా సంఘాలు!

## కూల్చివేసిన ఇంటిని పరిశీలించిన నాయకులు..

## దాడులు పునరావృతమైతే ప్రతిఘటన తప్పదని హెచ్చరిక

**గద్వాల (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 13:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన రంగముని ఇంటిని కూల్చివేసిన ఘటనపై ప్రజా సంఘాల నాయకులు స్పందించారు.ఆదివారం ఎక్స్ ఆర్మీ మై రాముడు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రేపల్లె గ్రామాన్ని సందర్శించి,కూల్చివేసిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాదిగ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఘటనకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగేలా ప్రజా సంఘాలు అండగా ఉంటాయని నాయకులు తెలిపారు. రేపల్లె గ్రామంలో మాదిగలపై ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా దాడులకు పాల్పడితే ఇకపై ఊరుకునేది లేదని,చట్టపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిఘటిస్తామని నాయకులు హెచ్చరించారు.గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుతూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,సీపీఎం నాయకులు ప్రసంగి బుచ్చన్న, దైవన్న, బుడ్డరాజు, శ్యాంసన్, మహేష్, సామేలు, డిష్ రాముడు తదితరులు పాల్గొన్నారు.



# అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు : అదనపు కలెక్టర్ హరిప్రియ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జడ్చర్ల నియోజకవర్గ ఈఆర్ఓ, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు, తొలగింపులు, చిరునామా సవరణల విషయంలో చిన్నపాటి పొరపాట్లకు కూడా అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రచార దినాల్లో భాగంగా ఆదివారం బాలానగర్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దాయిపల్లి గ్రామంలోని 82, 83 పోలింగ్ కేంద్రాలతో పాటు కేతిరెడ్డిపల్లి గ్రామంలోని 104, 105 పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వీకరిస్తున్న దరఖాస్తులు, అభ్యంతరాలు, నోటీసు విచారణలు, డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్ కాని దరఖాస్తులకు సంబంధించి అధికారులు చేపడుతున్న చర్యలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. దరఖాస్తులకు జత చేసిన ధ్రువీకరణ పత్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నోటీసు విచారణలు, డిస్క్రెపెన్సీలు, 'నో మ్యాపింగ్' దరఖాస్తుల విషయంలో ప్రత్యేక అప్రమత్తత అవసరమని ఆమె సూచించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత కలిగిన ఓటరుకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం లేదా వివరాల్లో మార్పులు చేయడం వంటి ప్రతి అంశాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రచార దినాల్లో అందుతున్న దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత విధానంలో పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా, అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలు జాబితాలో కొనసాగకుండా నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యపై గద్వాలకు తరలిరండి... తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుల పిలుపు.

ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



ఈనెల 15వ తేదీన మంగళవారం రోజు విద్యుత్ సమస్యలపై రైతాంగం పెద్ద ఎత్తున గద్వాలకు తరలి రావాలని మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి హామీ నెరవేర్చక పోవడం తో జిల్లాలో ఉన్న రైతాంగం అనే క రకాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈనెల 15వ తేదీ మంగళవారం రోజున విద్యుత్ సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేయడానికి జిల్లాలో ఉన్న రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు లవన్న,విష్ణు, ప్రేమ్ రాజ్, నజుముల్లా,మీసాల కిష్టన్న,అడవిరావుల చెర్వు గ్రామ సర్పంచ్ కృష్ణ, గోపాల్, లక్ష్మన్న,బలిజ రాజు, పరుశ,తిరుపతి,లక్ష్మన్న,రవి,తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గంలో కేటి దొడ్డి మండలం సోంపురం గ్రామంలో గడ్డం ఆంజనేయులు మనవడి నామకరణ మహోత్సవానికి హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు..వీరి వెంట,ఎస్.రాము నాయుడు, రాయపురం వీరేష్,యు.తిరుమలేష్, మద్దిలేటి,మహేష్,నరసింహులు, గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముడు, ఆంజనేయులు,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....





# ప్రేమ పెళ్లి.. ఇల్లు ధ్వంసం! - ఏడుగురు అరెస్ట్ రిమాండ్‌కు

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 13:



ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కారణంతో యువకుడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటన గద్వాల మండలం రేపల్లి గ్రామంలో కలకలం రేపింది. ఈ నెల 10న యువకుడు ప్రేమ వివాహం చేసుకున్న నేపథ్యంలో అతడి ఇంటిని ధ్వంసం చేసిన ఘటనపై గద్వాల రూరల్ పోలీసులు ఎస్సై సి.హెచ్.శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించి టీ.వీరన్న, పరశురాములు పరుష,వెంకటేష్,టీ. వెంకటేష్ నాయుడు, పరశురాములు, రామాంజనేయులు, గోపాల్,తిమ్మన్న తిమ్మప్పలను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు గద్వాల డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితులను అలంపూర్ జే.ఎఫ్.సీ.ఎం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి న్యాయ రిమాండ్‌కు పంపారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.

# తిమ్మప్ప స్వామి దర్శనానికి వచ్చి కారు బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

మల్దకల్ తిమ్మప్ప స్వామి దర్శనం కోసం హైదరాబాద్ నుంచి మల్దకల్‌కు వచ్చిన ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. అదేవిధంగా తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లి బోల్తాపడటంతో అందులో ఉన్న ముగ్గురు గాయపడినట్లు సమాచారం. అటువైపు వెళుతున్న ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసి, వారికి సహాయమందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. గాయపడిన ముగ్గురు హైదరాబాద్‌కు చెందినవారిగా గుర్తించినట్లు సమాచారం.కారు అదుపుతప్పడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాద ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



# అక్రమ ఇసుక రవాణా దందా ఆ(పే)గేదెప్పుడు???

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం కేంద్రం తో పాటు,ధర్మాపూర్,వెంకట్ రెడ్డి పల్లి గ్రామల్లో జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.మండల పరిధి లోని అక్రమార్కులు నయా దందా తో ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చెరువులు,కుంటలు వాగులో నుంచితీసిన మట్టిని నీటి తో కడిగి జల్లెడ పట్టి “ఫిల్టర్ ఇసుక “పేరు తో అమ్మకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు విని పిస్తున్నాయి ఇసుక కొరతను ఆసరాగా చేసుకొని అమాయక ప్రజలకు ఈ నకిలీ ఇసుకను అంటగడుతున్నారు.మరి ఇంత జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక నైనా అధికారులు తక్షణమే అక్రమ ఇసుక రవాణా ఆ(పే)గే లా తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్న

## ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

**ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లో అయిజ మండల పరిధిలో కి వచ్చే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కర్నూల్ చల్లా కాంపౌండ్ నందు తేదీ 15/09/2026 నా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ఒక ప్రకటనలో తెలిపారు కావున లబ్ధిదారులు మరియు అయిజ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు రావాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**- మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి : ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 13**

**( ప్రజా జ్యోతి బ్యూరో ):**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.

**మండపాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి:**

జిల్లాలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా పోలీసుశాఖకు ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసి అనుమతి పొందాలని ఎస్పీ స్పష్టం చేశారు. దరఖాస్తులో మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, సంబంధిత పోలీస్‌స్టేషన్, విగ్రహం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన--నిమజ్జనం తేదీలు, సమయాలు, నిమజ్జన వాహనం, వాలంటీర్ల వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.ఆన్‌లైన్‌లో వివరాల నమోదు విషయంలో ఇబ్బందులు ఎదురైతే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

**భద్రతకు ప్రాధాన్యం:**

మండపాల ఏర్పాటులో ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందడంతో పాటు, విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలని తెలిపారు. షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ వైర్లను వినియోగించాలని, మండపాల వద్ద నిర్వాహకులు, కమిటీ సభ్యులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేసి, తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించాలని, మండపాల వద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. మండపాల వద్ద పాయింట్ పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలని, తనిఖీలకు వచ్చే పోలీసు అధికారులు అందులో వివరాలను నమోదు చేస్తారని తెలిపారు.

**డీజేలు, అధిక శబ్దాలకు అనుమతి లేదు:**

ఉత్సవాల పేరుతో అధిక శబ్దంతో డీజేలు, లౌడ్‌స్పీకర్లను వినియోగిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులకు అసౌకర్యం కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని ఎస్పీ జానకి కోరారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసుశాఖ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 8712659360కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాటం

- "అక్రిడిటేషన్ నుంచి ఇళ్ల స్థలాల వరకు.. జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తాం"
- తెలంగాణ పోరాటంలో ముందుండింది మన యూనియనే: అల్లం నారాయణ
- టి డబ్ల్యూ జే యు హెచ్ 143 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వరంగల్ శివకుమార్, చింతకాయల వెంకటేష్





**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టి డబ్ల్యూ జే యు హెచ్ 143) మాత్రమేనని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, జర్నలిస్టుల బాధలు, సమస్యలు తమకు పూర్తిగా తెలుసునని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన టి డబ్ల్యూ జే యు హెచ్ 143 తృతీయ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నాటి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి రూ.42 కోట్లు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా జర్నలిస్టులకు యూనియన్ అండగా నిలిచిందని, కరోనా బారిన పడిన సుమారు 3,900 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కార్డుల విషయంలో గతంలో ఎన్నడూ లేనంత గందరగోళ పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనూ జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేస్తూ, మహబూబ్‌నగర్‌లో భారీ స్థాయిలో మహాసభలను విజయవంతం చేసిన నిర్వాహకులు, జర్నలిస్టులను అల్లం నారాయణ అభినందించారు.

## సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ:

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు అందేలా పోరాటం చేస్తామని, డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. జర్నలిస్టులకు రైల్వే పాసులు అందకపోవడం బాధాకరమన్నారు. గతంలో అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించామని, ఇంకా ఇళ్ల స్థలాలు పొందని జర్నలిస్టుల జాబితాను అందిస్తే వారి కోసం కూడా పోరాటం చేస్తామని తెలిపారు. వికారాబాద్ తర్వాత అత్యధికంగా సభ్యత్వాలు మహబూబ్‌నగర్ జిల్లాలో నమోదయ్యాయని, 300కు పైగా సభ్యత్వాలు చేయడం అభినందనీయమని మారుతి సాగర్ పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం:

డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ అంశాల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నూతన జిల్లా కమిటీ ఎన్నిక:

మహాసభల సందర్భంగా టి డబ్ల్యూ జే యు హెచ్ 143 మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వరంగల్ శివకుమార్, చింతకాయల వెంకటేష్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా అక్కల ధరణిని ఎంపిక చేశారు. అదేవిధంగా మరో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాగర్, మణికంఠ పేర్లను రాష్ట్ర నాయకులు ప్రకటించారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని తెలిపారు.నూతన అధ్యక్ష, కార్యదర్శుల పేర్ల ప్రకటన అనంతరం జర్నలిస్టులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## ఏడు తీర్మానాలకు ఆమోదం:

మహాసభల సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, హక్కులకు సంబంధించిన ఏడు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు మహాసభలకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో రాష్ట్ర నాయకులు, జిల్లా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ కిషోర్ కుమార్, ఆంధ్రజ్యోతి విరో ఇన్‌చార్జ్ రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నరేంద్రచారి, నరేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు రవికుమార్, బసవరాజ్, మధుసూదన్ రావు, సుందర్ చారి, తేజ వెంకట్, శివకుమార్, నరేష్, గురుప్రసాద్, ప్రభాకర్, కృష్ణ, రవికుమార్, గోపి, సతీష్ కుమార్, జగదీష్, అల్తాఫ్, శేఖర్ గౌడ్, అలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం....ఎస్సై రామన్ గౌడ్

**చిన్నంబావి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి భద్రతలు ప్రజల భద్రత పై పోలీస్ శాఖ ఇప్పటి వరకే పలు సూచనలు చేశారు. చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా వివిధ గ్రామంలో వినాయకులు విగ్రహాలు ఏర్పాటు మరియు నిర్వహణ కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండపాలు కమిటీలు మరియు ప్రజలకు సంబంధించిన పోలీస్ ఇప్పటికే వారు పలు సూచనలు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి అని చూచించారు. గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేసే సౌండ్ సిస్టం కారణంగా చుట్టుపక్కల నివసించే ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద పరిమితులుపాటించాలి. వినాయక మండపాల వద్ద భక్తి పాటలు భజనలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహిస్తూ అసభ్యకరమైన పాటలు నృత్యాలు వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు రాత్రి 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో సౌండ్ సిస్టం వినియోగించకూడదని అన్నారు. గణపతి నవరాత్రులు ప్రారంభమవుతున్న సందర్భంగా చిన్నంబావి మండల ప్రజలకు ఎస్సై రామన్ గౌడ్ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్క గ్రామంలో వినాయక మండపాల కమిటీ వారు శాంతి పద్దతులను కాపాడాలి పోలీసు వారికి సహకరించాలని వారు కోరారు. మండపాల వద్ద ఎలాంటి ఆటంకాలు కలిగిన గొడవలు జరిగిన పోలీసు వారికి వెంటనే సమాచారాన్ని అందించాలని వారు అన్నారు.





## చిన్నంబావిలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ

**చిన్నంబావి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పగిడ్యాల శ్రావణి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిగా చేయడమే పార్టీ నాయకులు, కార్యకర్తల లక్ష్యమన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి, సామర్థ్యం ఉన్న యువత, మహిళలు ముందుకు రావాలని కోరారు. )రాజకీయంగా ఎదగాలనుకునే వారికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడినా వలసలు ఆగలేదని, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని విమర్శించారు. పార్టీ ప్రకటించిన 'పంచజన్యం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మహిళలు, పార్టీ నాయకులు ప్రదీప్‌కుమార్ వనమాల, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.







## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం

## - ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర కీలకం : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూ టౌన్ క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల 3వ మహాసభకు మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను నిష్పక్షపాతంగా ప్రజలకు తెలియజేస్తూ జర్నలిస్టులు ప్రజల గొంతుకగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మిథున్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రతి జర్నలిస్టుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మిథున్ రెడ్డి హామీ ఇచ్చారు. మహాసభలో జర్నలిస్టులు, నాయకులు, ప్రతినిధులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం, వృత్తిపరమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.



# వినాయకుడి పూజా సామాగ్రి కోసం వస్తే... మురికి నీళ్ల స్వాగతమా?:

## భక్తుల దారిలో డ్రైనేజీ మురికి నీరు.. గద్వాల మున్సిపాలిటీకి కనిపించదా?:---

ఆలంపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)





వినాయక చవితి... గణనాథుడి పూజకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసేందుకు భక్తులు మహారాజ్ కూరగాయల మార్కెట్‌కు వస్తున్నారు. కానీ అక్కడ భక్తులకు స్వాగతం పలుకుతున్నది పూలు, పూజా సామాగ్రి కాదు... రోడ్డుపై పారుతున్న మురికి డ్రైనేజీ నీరు!మహారాజ్ కూరగాయల మార్కెట్‌లో ఆకుకూరలు అమ్మే ప్రాంతం వద్ద డ్రైనేజీ కాలువ నుంచి మురికి నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. దీంతో పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు మురికి నీళ్లను దాటుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించేందుకు వచ్చే ప్రజలకు మురికి నీళ్లతో స్వాగతం పలకడం గద్వాల మున్సిపాలిటీకి చెడ్డ పేరు కాదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.పండుగ రోజు వేలాది మంది వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సంబంధిత వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించాలి. అదేవిధంగా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రాకుండా తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మార్కెట్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగేవినాయకుడి పూజా సామాగ్రి కొనడానికి వచ్చే భక్తులకు... మురికి నీళ్ల దారి చూపిస్తారా?(మున్సిపాలిటీకి కనువిప్పు కలిగేది ఎప్పుడు?)ప్రజల సమస్యను చూసైనా అధికారులు వెంటనే స్పందించి, పండుగ రోజున ఈ దుస్థితికి ముగింపు పలకాలని స్థానికులు కోరుతున్నారు.

# చిన్నంబావిలో బీజేపీ 'సేవా సంకల్ప్ అభియాన్' సన్నాహక భేటీ!






చిన్నంబావి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ చేపట్టనున్న 'సేవా సంకల్ప్ అభియాన్'పై చిన్నంబావి మండల కేంద్రంలో ఆదివారం సన్నాహక కార్యశాల నిర్వహించారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ నాగేందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు ప్రజాసేవ, సామాజిక సేవ, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ప్రధాని మోదీ దేశసేవ పట్ల చూపుతున్న అంకితభావాన్ని స్ఫూర్తిగా తీసుకుని 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి,రెడ్డి నాగేందర్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్ గోపాల్‌నాయుడు, కన్వీనర్ సంపత్‌కుమార్, మండల నాయకులు వెంకటయ్య, గోపాల్, నారాయణ, భగవంతు, ఆంజనేయులు, లింగస్వామి, టైలర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.